
# నవభూమి

# వరంగల్

అనుబంధం

04 మార్చి ,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

### పాలకుర్తికి గోదావరి జలాలు చేరుకోవడంతో ఎమ్మెల్యేకి

# రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు

◆ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి మార్చి 03** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కేంద్రానికి గోదావరి జలాలు చేరుకోవడంతో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి సోమవారం రైతులతో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాటల్లో..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి ఫలించింది.రైతన్నలకు అండగా నిలుస్తూ అన్నదాతల కళ్ళలో ఆనందాన్ని చూడాలన్న దృఢ సంకల్పంతో అడుగు ముందుకేసింది,పాలకుర్తి నియోజకవర్గం అన్నదాతలకు అండగా, ప్రశ్నించే గొంతుకగా రైతుల పక్షాన నిలబడి అధికారులతో కొట్లాడి గోదావరి జలాలను సాధించుకున్న యువనేత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అని తెలిపారు.నీటిపారుదల శాఖ అధికారులను నిత్యం సాగునీటి విడుదలకై ఎమ్మెల్యే ప్రశ్నిస్తూ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందిస్తూ రైతన్నలకు ప్రజానేత, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండగా నిలిచారు.గత పది రోజులుగా దేవాదుల కాలువలో సాగునీరు లేకపోవడంతో రైతులకు సాగునీరును విడుదల చేసి పంటలను కాపాడేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని రైతులను కోరారు.సాగు నీటిని విడుదల చేసి పాలకుర్తి నియోజకవర్గం అన్నదాతలను ఆదుకోవాలని, పంటలకు గోదావరి జలాలు అందించాలని దృఢ సంకల్పంతో స్టేషన్ ఘన్పూర్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి మండలానికి దేవాదుల నుండి గోదావరి జలాలను అందించేందుకు అహర్నిశలు కృషి చేశారు అని అన్నారు.మండలానికి దేవాదుల వరద కాలువ ద్వారా గోదావరి అందడంతో పాలకుర్తి రైతులు సంబరాలు జరుపుకుని గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, ఈరవెన్ను గ్రామ అధ్యక్షులు బిర్రు సోమనారాయణలు పాల్గొన్నారు.బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రేస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృషి వల్ల గోదావరి జలాలు రైతులకు అందితే, ప్రతిపక్షాలు గొప్పలు చెప్పుకుంటూ సంబరాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.నియోజకవర్గ రైతాంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. సాగునీటి విషయంలో రాజకీయాలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు.



# రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

2

### నీట్ 2025 పరీక్ష నిర్వహణకు కేంద్రాలను

# గుర్తించండి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్3** నేడు మంగళ వారం జరిగే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ 2025కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. నీట్ 2025 నిర్వహణ కోసం పరీక్షకేంద్రాల ఎంపికపై అందులోఉండాల్సిన సౌకర్యాల గురించి..సోమవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశాన్నిఏర్పాటుచేసారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేడు మంగళవారం జరిగే నీట్ పరీక్ష కోసం జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలన్నారు. ముందుగా.కనీసం 20 గదులు ఉండే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలను ఎంపిక చేయాలనీ డిఈఓకి తెలిపారు మొత్తం4కేంద్రాలు అవసరమని విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్,తాగు నీరు, సీసీ టీవీలు,వికలాంగ అభ్యర్థులు వచ్చేందుకు ఇబ్బంది లేనటువంటి సరైన సదుపాయాలు గల 4 కేంద్రాలను గుర్తించి క్షేత్ర స్థాయిలోను పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు.ఈసమావేశం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్,

### వరంగల్ నగర అభివృద్ధికి

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



2

# రాజకీయ కక్షతోనే పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్

### దళిత ఐపీఎస్ అధికారిపై కూటమి సర్కార్ కుట్ర

### నోటీస్ ఇవ్వకుండా ఏకపక్షంగా చర్యలు

### తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్



**మంగపేట, మార్చి 03(నవభూమి):** రాజకీయ కక్షతోనే పీవీ సునీల్ కుమార్ కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసిందని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ దళిత అధికారులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కక్ష సాధిస్తుంది ఇప్పటికే సిఐడి పూర్వపాదనపు డీజీ సంజయ్ ని కుట్ర పూర్తి అయిన సస్పెండ్ చేసిన ఫోటో ప్రభుత్వం పలువురు దళిత ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా ఆహ్వానిస్తుంది అయినప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం కక్ష చల్లారినట్టు లేదు అందుకే బిజీ ర్యాంకు ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పివి సునీల్ కుమార్ పై తాజాగా కక్ష సాధింపు చర్యలకు తెగబడింది కనీసం నోటీస్ కూడా జారీ చేయకుండా ఆయనను ఏకపక్షంగా సస్పెండ్ చేయడం విస్మయపరుస్తుందని అనుమతి లేకుండా విదేశీ పర్యటనలు చేశారని అభియోగంపై సస్పెండ్ చేస్తున్నట్టు ప్రభుత్వం ఆదివారం జారీ చేసిన ఉత్తర్వుల పేర్కొంది కానీ పీవీ సునీల్ కుమార్ ప్రభుత్వ ముందస్తు అనుమతితోనే విదేశీ పర్యటన చేశారు అయినా సునీల్ కుమార్ 2019 -2024 మధ్య పలుసార్లు అనుమతి లేకుండా అమెరికా తదితర దేశాల్లో పర్యటించారని ప్రభుత్వాలు ఆరోపించింది కీలక స్థానాల్లో ఉన్న ఐపిఎస్ అధికారి అనధికారిక విదేశీ పర్యటనలోతో సున్నిత మైన సమాచారం లీకే అయ్యే అవకాశం ఉందనే సాగు చూపుతూ క్రమశిక్షణ జారిలో భాగంగా సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వులు పేర్కొన్నారు కానీ ప్రభుత్వ అనుమతితోనే విదేశీ పర్యటనలు చేసినప్పటికీ కూడా విదేశీ పర్యటన సాకుతో సీనియర్ దళిత అధికారికి నిబంధనల ప్రకారం నోటీస్ జారీ చేయకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయటం వెనుక కుట్ర కోణం దాగి ఉందని దళిత ప్రజా సంఘాలు ఖండిస్తున్నాయని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దళిత ఐఏఎస్ ఐపిఎస్ అధికారుల వేధింపులు మానుకోవాలని సుకుమార్ కోరారు.

# ఆధార్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం సరికాదు

### అందుబాటులో ఉండే వారికి అప్పగించాలని డిమాండ్

### భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్



**మంగపేట, మార్చి 03(నవభూమి):** మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని మండలంలోని సూదుర గ్రామాలనుంచి చిన్నపిల్లలను,వికలాంగులను, ప్రస్తుత ఆధార్లో తప్పిదాలు ఉన్నవారు సరిచేపించుకోవడానికి రాగా ఆధారకేంద్రం మూసి ఉండటం తో ఒకింత నిర్లక్ష్యం చెందుతున్నారని బిఆర్ఎస్ యువజన నాయకుడు నిమ్మగడ్డ ప్రవీణ్ ఆరోపించారు. సంబంధితధికారులు పరిస్థితి తెలుసుకొని చర్యలు తీసుకొని పని వేళలో ప్రజలకు అందుబాటులో ఉండే నిరుద్యోగులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మీసేవ నిర్వాహకులకే ఆధార్ సెంటర్ అప్పగించడంతో తమ పనివత్తిడి వల్ల ఆధార్ సెంటర్ తెరవని పరిస్థితి అన్నారు వారి నిర్వహం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు అంతేకాకుండా విద్యాసంస్థల్లో కొత్తగా వచ్చిన అవకాశాలవలన చిన్న పిల్లల ఆధార్ కార్డులు తప్పులు ఉండటం వలన ఆధార్లో తప్పులను సరి చేసుకోవడానికి నెలల సమయం పడుతుందని ప్రజల ఇబ్బందులను గుర్తించి వీటన్నిటికీ స్వస్తి పలకాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు.

# రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

- ◆ రైల్వే అధికారులకు పలు సూచనలు, సలహాలు
- ◆ నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని సూచన
- ◆ రైల్వేస్టేషన్లో మౌలికవసతుల కల్పనపై ఆరా



**మహబూబాబాద్ ,నవభూమి జిల్లా ప్రతినిధి:-** కొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్ కు నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ రైల్వే అధికారులకు సూచించారు. సోమవారంనాడు రైల్వే మూడో లైన్ నిర్మాణపనుల పర్యవేక్షణలో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మౌలికవసతుల కల్పనపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ రైల్వే మూడో లైన్ కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో ఫ్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందే అని అన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు ఫ్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీటర్ల బేబీ ఫ్లాట్ ఫారం మాత్రమే నిర్మించి దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నంబర్ ఫ్లాట్ ఫారం పై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వాస్తవానికి 540మీటర్ల ఫ్లాట్ ఫారం అవసరం ఉంటుందన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ఫ్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రోజూ వేలాదిమంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్లో పూర్తిస్థాయి మౌలికవసతుల కల్పన అత్యవసరం అని అన్నారు.రెండునిమిషాలు ఆగే ట్రైన్ ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ఫ్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అలాగె ట్రైన్ వస్తే శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని అదనపు ఫ్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. అదనపు ఫుట్ ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్ కూడా అవసరమే అన్నారు. ముమ్మందు మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్ కు నాలుగో ఫ్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గంటా శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ నాయకులు రామగోని రాజు, శంతన్ రామరాజు, చలమల్ల నారాయణ, మదన్ గోపాల్ లోయ, నర్సింహారావు, సిరిపురం వీరు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నగర అభివృద్ధికి

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ◆ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశ దిశ మారనుంది
- ◆ బీఆర్ఎస్ నాయకుల తీరు విచిత్రంగా ఉంది
- ◆ పనిచేసింది ఒకరైతే తెచ్చామని గొప్పలు చెప్పుకొవడం సిగ్గు చేటు
- ◆ వరంగల్ ఎంపీ, డాక్టర్ కడియం. కావ్య

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్3** వరంగల్ నగరఅభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య తెలిపారు.ఈసందర్బ%శీ%గా సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాయిని.రాజేందర్రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలతో కలసి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రప్రభుత్వ కృషితో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ దశదిశ మరబోతుందని ఎంపీ స్పష్టంచేశారు.తెలంగాణ రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ నాయకుల తీరు మాత్రం విచిత్రంగా ఉందన్నారు, పనిచేసింది ఒకరైతే బిఆర్ఎస్ పార్టీనే తెచ్చామని చెప్పు కొవడం సిగ్గుచేటుగా ఉందనివిమర్శించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎన్ఓసికి ఒక్కసారైనా ప్రయత్నం చేశారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండ కూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందంతో మాట్లాడుకున్నారని తెలిపారు దీనిపై సీఎం రేవంత్రెడ్డి పౌర విమానయాన శాఖతో చర్చించి గత నెల 25న ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్కు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. దీనిని హెచ్ఏఎల్కు పంపడంతో అక్కడి నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ రావడంతో మామనూరు ఎయిర్ పోర్ట్కు కేంద్రం అనుమతినిచ్చిందని తెలియజేశారు. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205కోట్లను విడుదలచేస్తూ ప్రభుత్వం జీవోను జారీ చేసిందని తెలియజేసారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం అద్భుతంగా ఉండ బోతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏయిర్ పోర్ట్ అభివృద్ధితో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్, ఐటి, పర్యాటక, పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు.వరంగల్ మహానగరంలో 20 ఏళ్లుగా పెండింగ్లోనీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారదిశగాకృషిచేస్తున్నామన్నారు. రైల్వేసమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. రైల్వే డివిజన్ ఏర్పాటు విషయంపై కేంద్రరైల్వే శాఖ మంత్రిని కులుస్తామని తెలిపారు. కాజీపేట రైల్వేబ్రిడ్జి పనులు త్వరలోపూర్తవుతాయని తెలిపారు.వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని,రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు అందరం కలిసి కట్టుగా జిల్లాను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య తెలిపారు.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఇంటర్మీడియ విద్యాధికారి జితేందర్ రెడ్డి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 3** ఈనెల5వ తేదీ నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేపట్టినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి జితేందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు నిర్వహించే పరీక్షలకు ప్రధమ సంవత్సర విద్యార్థులు 4251 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు 4694 మంది మొత్తంగా 8945 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల కొరకు మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పరీక్షా కేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్ ను నియమించామని,. విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే ఉదయం8.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు ఏర్పాట్లతో పాటు పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు వంటివి చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చుని, పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,తెలిపారు. సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించడం జరుగుతుందన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలను వ్రాసే విధంగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేపట్టామన్నారు.


# టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 3** 2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంజూరు చేయబడిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్ వారు 2025-26 సంవత్సరంనకు గాను చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లొమా3సంవత్సరాల కోర్సుకు (60) సీట్లు కేటాయించినందున అర్హులైన వారు ప్రవేశంకొరకు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు పి చౌడేశ్వరి కోరారు. పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, అర్హత ఆసక్తిగల విద్యార్థులు 2025, ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి., సెల్ నెంబర్ 9030079242 ద్వారా సంప్ర దించవచ్చునన్నారు.

# పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

## వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్

**పాలకుర్తి నవభూమి మార్చి 03** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికై సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి పాలకుర్తిలోని ఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసి ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలన్నీ తీసుకోవాలని తగు సూచనలు తెలిపారు, ఈక్రమంలో విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్, లింగ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ వివాహానికి రాధాకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

## 21000 ఆర్థిక సాయంతో పాటు పట్టు చీర అందించిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్





**కల్వకుర్తి,ఫిబ్రవరి 2,నవభూమి:-** కడ్తాల్ మండలంలోని పేదింటి ఆడబిడ్డలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తానున్నాననే భరోసానిస్తుంది. పేదింటి వివాహాలకు సొంతం మేనమామలు తోడుంటారో లేదో తెలియదు,కానీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ మాత్రం మేనమామ లోటును భర్తీ చేస్తున్నారు. కడ్తాల్ మండలంలో పెదింటి ఆడబిడ్డల వివాహం అయితే 21000 రూపాయల నగదు తో పాటు ఒక పట్టు చీరను మేనమామ కట్నం కింద కానుకగా ఇస్తున్నారు. ఆదివారం కడ్తాల్ గ్రామానికి చెందిన దేరంగుల ఎల్లమ్మ పాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి హాజరై 21000 నగదు తో పాటు పట్టుచీరను అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయకులు యాదయ్య వెంకటేష్ పాండు రాజు జగన్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 3** జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని ఓబిసీ సెల్ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల.ప్రవీణ్ తెలిపారు. ఈ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్య మండల మాజీఅధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే రాజశేఖర్, ఈర్ల లక్ష్మణ్, సామల పరమేశ్వర్, బచ్చనపేట మండల నాయకులు శ్రీనివాస్, కురాకుల నాగరాజు ,వెంకట్, బోలికొండ నరసింహ, తదితరులు పాల్గొన్నారు



# రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది



**మహబూబాబాద్ నవభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. ఆ పనులను నిలిపివేసింది..పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు. బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టి లేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్‌కు ఆ మాత్రం సోయి లేదు..ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ మాత్రం సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆగ్రహించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారం చేయడానికి వెళ్లారని నిలదీశారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని చెప్పారు. రైతు భరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పుకొచ్చారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వాపోయారు. క్వింటా మిర్చికి రూ .25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండానే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు.

# ఆ విషయాలు గుర్తుకు తెచ్చుకుని బండి సంజయ్ ఎమోషనల్

**వరంగల్ నవభూమి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజల పక్షాన, ఉపాధ్యాయుల కోసం ఏనాడైనా ఉద్యమాలు చేశారా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తాము ప్రజల కోసం ఉద్యమాలు చేశాం, లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తుచేశారు. అయినా బీజేపీకి ప్రజలు ఓట్లు వేయలేదు... ఎన్నికల్లో గెలిపించలేదని చెప్పారు. పేద ప్రజల సమస్యల కోసం ఎందుకు పని చేయాలని బీజేపీ కార్యకర్తలు తమను ప్రశ్నిస్తున్నారని బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ సారి బీజేపీ బలపర్చిన వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తే ఏమి వచ్చిందని నిలదీశారు. ఇవాళ(ఆదివారం) బండి సంజయ్ వరంగల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రేషన్ కార్డు, ఇల్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. మరి ఎందుకు కాంగ్రెస్‌కు ఓటు వేస్తున్నారని అడిగారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారికే ఓటు వేయాలని.. కొమ్ముకాస్తున్న వారికి ఓటు వేయద్దని అన్నారు. ఓటమి భయంతో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం కోసం వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మాయ మాటలు విని మోసపోవద్దని బండి సంజయ్ తెలిపారు.

# స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### పాలకుర్తి ఎంఇఓ,వావిలాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య




**పాలకుర్తి నవభూమి మార్చి 03** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్– గూడూరు రేణు రాథోడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్,కళాశాల ప్రిన్సిపల్– రేణు రాథోడ్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, మంచి విలువలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కుమారి షీలా వైష్ణవి, కలెక్టర్ గా పాము శృతి, డీఈఓ గా వివేక్, ఎంఈఓ గా రావుల చరణ్, ఏఏపిసి చైర్మన్ గా శీల రేష్మ, ఉపాధ్యాయులుగా సోమారపు వైష్ణవి, వెంకటేష్, శ్రీనిధి, అక్షయ, రాహుల్, మేనక, సాత్విక్, శిరీష, రాజశేఖర్, చరణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా చేపడతాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్3** సాగునీటి నిర్వహణను జిల్లా వ్యాప్తంగా చేపడుతామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం , హైదరాబాద్ నుండి రాష్ట్రప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగునీరు, రెసిడెన్షియల్ స్కూల్స్ పనితీరు, సంబంధిత అంశాలపై జిల్లాకలెక్టర్లతోసమీక్షించారు. ఈసమావేశంలో జనగామ కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని, రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణ సమర్ధ వంతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సాగునీరు నిర్వహణ రెసిడెన్షియల్ హాస్టల్స్ పనితీరు సమర్ధ వంతంగా నిర్వహిస్తూ ప్లాస్టిక్ను నిరోధించా లన్నారు ఈవీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ,వాట్సాఫ్ గ్రూప్ ద్వారా సాగునీటి నిర్వహణ తీరు ఎప్పటికప్పుడు తెలపాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖ అధికారి సుధీర్, విద్యుత్ శాఖ అధికారి వేణుమాధవ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి - టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్, మార్చి 3, నవభూమి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన స్థానిక టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ, నవంబర్ 6 నుండి 20 వరకు నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తయిందని, డిసెంబర్ 5, 2024న **Pro.Rc.No.6280/Bodjet/Scheme/SEEEPCS%/2024-25**ద్వారా **Director of Economics and Statistics, Hyderabad** వివిధ జిల్లాలకు నిధులు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటికీ ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ అందలేదని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి చెల్లింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, మహబూబాబాద్, కొరివి మండలాల ప్రధాన కార్యదర్శులు సారెడ్డి లింగారెడ్డి, ఓదెల శివకుమార్, టిపిటిఎఫ్ మండల కమిటీ సభ్యులు గోనిగంటి శ్రీనివాస్, కోడూరి శ్రీనివాస్, గోనే కార్తీక్ పాల్గొన్నారు.

# పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

### వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్

**పాలకుర్తి నవభూమి మార్చి 03** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికై సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి పాలకుర్తిలోని ఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసి ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలన్నీ తీసుకోవాలని తగు సూచనలు తెలిపారు, ఈక్రమంలో విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్, లింగ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.







# బాధిత కుటుంబానికి మాజీ ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



**పాలకుర్తి నవభూమి మార్చి 03** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మంచుప్పుల గ్రామం గుడికుంట తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ బానోత్ యాకుబ్ తండ్రి, బానోత్ బాలు నాయక్ మృచెందిన విషయం తెలుసుకుని,మాజీ ఎంపిటిసిలు,మాజీ వైస్ ఎంపీపీలు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు, పాలకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గూడ దామోదర్,తొర్రూరు మాజీ ఎంపీటీసి చిదురాల ధనంజయ,బొమ్మెర మాజీ ఎంపీటీసీ దేవసాని కృపాకర్, చీములబాయి తండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జరుపుల కోటేశ్వర్,బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే సౌండ్స్ పెడితే కఠిన చర్యలు తప్పవు

### పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి మార్చి 03** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఇంటర్మీడియట్, ఎస్ఎస్ సీ ఇతర పోటి పరీక్షల దృశ్య సోమవారం హెచ్చరిక జారీ చేశారు. వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, యజమానులపై, వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపిస్తామని తెలియజేశారు. ఈసందర్భంగా డీజే సౌండ్స్ నిర్వాహకులు, వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని పాలకుర్తి పోలీసుల హెచ్చరిక.

# ధ్యానం మరియు సజ్జన సాంగత్యం ద్వారానే ఆధ్యాత్మిక ఎదుగుదల

### జిల్లా పిరమిడ్ కమిటీ సభ్యుడు కాయిత విఠల్



**మహాముత్తారం మార్చి3 నవభూమి:** ధ్యానం మరియు సజ్జన సాంగత్యం ద్వారానే ఆధ్యాత్మిక ఎదుగుదల జరుగుతుందని జిల్లా పిరమిడ్ కమిటీ సభ్యులు కాయిత విఠల్ అన్నారు. మానవుడు డబ్బులు సంపాదించుకోవడం కన్నా ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకోవడం గొప్ప విషయం అన్నారు. ధ్యానం అనేది మనిషి మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు ప్రశాంతతను, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలియజేశారు. మనిషి జీవితం ధ్యానం చేయడం కోసమే ఉన్నదని తప్పకుండా ధ్యానం చేసి జీవితాన్ని తెలుసుకోవాల్సిందేనన్నారు. గురువులు, ఋషులు, యోగులు చెప్పింది ధ్యానమే చేసింది ధ్యానమేనని అన్నారు. మనం కూడా వారి బాటలోనే నడిచి జీవితాన్ని సార్థకం చేసుకోవాలన్నారు. ప్రాపంచిక మాయలో పడితే జీవితం అర్థం కాదని ఆధ్యాత్మికతలోనే జీవితం పరిపూర్ణంగా అర్థమవుతుందన్నారు. జీవితాన్ని తెలుసుకోవడం కోసం ధ్యానంతో పాటు స్వాధ్యాయం కూడా చేయాలన్నారు గొప్ప గొప్ప మహానుభావుల పుస్తకాలు చదవాలన్నారు. భూమి మీద పుట్టిన ప్రతి మనిషికి ఆత్మ ఉంటుందని అది ఎన్నో జన్మల బంధం అన్నారు. ప్రతి మనిషి తన యొక్క ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకునే ప్రయత్నం చేయాలని అది తెలుసుకొని ఎడల ఎంతకాలం జీవించిన శూన్యమేనన్నారు. సజ్జన సాంగత్యం అన్నది మూడు లోకాల్లోని భవసాగరం నుంచి బయటపడవేసేందుకు మన యొక్క ఆధ్యాత్మిక సందేహాలను నివృత్తి చేసేందుకు ఎల్లప్పుడూ సహకరిస్తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ధ్యానం చేసి జ్ఞానం సంపాదించుకోవాలన్నారు. ధ్యానం ద్వారానే జ్ఞానం, జ్ఞానం ద్వారానే ముక్తి లభిస్తుంది అన్నారు. ప్రతిరోజు స్వాధ్యాయం చేస్తూ సజ్జనసంగత్యంలో గడపాలని ఆయన ధ్యానులకు సూచించారు.